

ఓం

శ్రీమదష్టోత్తర హనుమచ్ఛతకము


కవి

శ్రీ పాటిబండ్ల [illegible] దాసు



శ్రీ వీరయార్య వాఙ్మయ సమితి





ఒక మాట



ఈ శతకము రచించినవారు శ్రీ పాటిబండ్ల వీర య్యార్యులు. స్వగ్రామమగు దివాందిన్నెపాలెమున వేంచేసియుండు హనుమంతునిమీఁద వారికిఁ గల భక్తిరసోద్గారమే యీకృతి. 1908 సంవత్సరమున నియ్యది ప్రథమముద్రణమునందినది. ఇప్పటికి నాలు గేండ్లుగా నీ గ్రంథము మరికాన్పున లేకుండుచు చుండెను. మా సమితిపక్షమున నేఁటికైనా మరలఁ ప్రచురింపఁ గల్గితిమి. ఈ శతకముద్రణమునకు శ్రీ దాసరి పరిపూర్ణయ్య నాయుడుగారు మాకుఁ జేసిన

సాయమనల్పము. ఇట్లే యుదారాశయులెల్లరు నీ కవివర్యుని యితర కృతులను గూడ నచిరకాలమున వెలువరించుటకు దగు ప్రోత్సాహ మొసఁగుదురని యాశింతుము.

సత్తెనపల్లి,
2—11—1952.

బోడేపూడి వేంకటరావు,
కార్యదర్శి,
శ్రీ వీరయార్య వాఙ్మయసమితి



శ్రీ మదష్టోత్తర హనుమచ్ఛతకము

శ్రీవసుధాత్మజ రాముల
సేవన్మెప్పించి తత్వసిద్ధుఁడవౌ నీ
సేవకుఁడను గీర్తించెదఁ
బ్రోవుము దీపాలదిన్నె పురవర హనుమా. 1.

శరణార్థిని రక్షింపుము
కరుణాకర నేరమెన్న గాదిక వినుమా
దురితముల నెల్ల బాపుము
వరదా! దీపాలదిన్నె పాలెపు హనుమా. 2.

నినుదలఁచిన భవరోగమ్ము
జను నంచును నార్యులెన్న•సరసోక్తులచే
గొనియాడెద ననుగావుము
పనివడి దీపాలదిన్నె•పాలెపు హనుమా. 3.

భవవార్ధి దాటవచ్చును
భువనాత్మక నీదుపాద•పూజ నటంచున్
దవిలి వచింతురు ప్రాజ్ఞులు
పవనజ! దీపాలదిన్నె•పాలెపు హనుమా. 4.

వందనము మారుతాత్మజ
వందనమిదె భానుతేజ•వనచర రాజా
వందనము దళితదనుజా
వందనమిదె గొనుము వేడ్క•వరగుణ హనుమా. 5.

ఛందము తెఱుఁగను సత్కవి
చందంబుల నెఱుఁగనీదు సత్కృప వలనన్
కందముల గూర్ప దలఁచితి
సుందరముగ గొనుము భక్తసులభుఁడ హనుమా. 6.

వనరాశిదాటి జనకజ
గనుగొని రాక్షసుల్ ద్రుంచి గాకుత్స్థునకున్
వినఁజెప్పిన నీమహిమను
గొనియాడగ వశమె దక్షగురునకు హనుమా. 7.

మ్రొక్కెద మీ పాదములకు
మ్రొక్కెద మీ తేజమునకు మదము దలిర్పన్
మ్రొక్కెద మీ రూపమునకు
మ్రొక్కెద నా మ్రొక్కుగొనుము ముదమున హనుమా 8.

ఆలింపుము నా మనవిని
జాలింపుము కోపమేల, సదయుఁడవగుచున్
బాలింపుము సత్కృప నను
దేలింపుము సౌఖ్యవార్ధి, దీనుడ హనుమా. 9.

అనిబడిన రాముతమ్ముని
వనజాప్తుఁడు రాకమునుపె, వడి ద్రోణ గిరిన్
గొనివచ్చి బ్రతుక జేసిన
ఘనుఁడవు నీ మహిమలెన్న, కపివే హనుమా. 10.

లంకకు జని చొచ్చునెడన్
లంకను గాపాడినట్టి, లావరివీవే
శంకలు మానిచి ప్రోవుము
సంకటహర జాలమేల, సదయుఁడ! హనుమా. 11.

విన్నావో లేదో నా
విన్నపము మఱేమొగాని • [illegible]
సన్నుతి జేసెద [illegible]
పన్నుఁడనై [illegible] • [illegible] రామా. 12.

పాపిని దుష్టుఁడ ఖలుఁడను
కోపిని మఱి మాంసప్రియుండ • కుటిలుఁడ నన్నున్
కాపాడ దిక్కు నీవే
తాపస మందార నిను • దాసుఁడ రామా. 13.

వృక్షపరోక్షము నీ పతి
దక్షుఁడవై [illegible] • [illegible]
యక్షుని చంపియు [illegible]
రాక్షసులం గొట్టినావు • రఘుకుల రామా. 14.

సిరాటము నిను బట్టిన
బోరాటముజేసి దాని• బొరిపుచ్చివెసన్
ధీరాటోపత రాముని
యారాటం బౌషధముల• నణచితి హనుమా. 15.

పదివేవురు కపులుండగ
సదయుండై రాము(డిచ్చె• జానకి వెదుకన్
కదలెదుతటి నుంగరమును
ముదమున నీ కెంత పుణ్య• మూర్తివొ హనుమా. 16.

వననిధి గాంచియు భీతిలు
వనచర యూధంబుజూచి• వసుధాత్మజకై
చనివచ్చెద నే మీరలు
ఘనదుఃఖము మానుడన్న• ఘనుడవు హనుమా. 17.

రోగంబుల రాగంబుల
వేగమ పరిమార్చినన్ను•వేడుక లలరన్
భోగినిగా యోగినిగా
సాగర గంభీరసేయు•శరణిదె హనుమా. 18.

సవినయముగ హనుమాయని
పవనాత్మజ యెవ్వడైన•భక్తియుతముగా
భువినొక్కసారి దలఁచిన
భవబంధము లడఁగునంద్రు•ప్రాజ్ఞులు హనుమా: 19

హనుమంతా హనుమంతా
హనుమంతా యనుచునిన్ను•ననయము భక్తిన్
గొనియాడిన మానవులకు
ఘనదుఃఖము దొలఁగజేసి•గాతువు హనుమా: 20

హరికమలాకరహంసా
వరతాపసనిచయహృదయవారిజహంసా
యరివర్గభయదహంసా
పరమాత్మా నన్నుఁ గావు భక్తుఁడ హనుమా 21

అరయఁగ బుట్టిననాఁడే
సరసిజహితుఁ బండటంచు సంచలమున నం
బరమున కెగసిన నీకుం
గొరుఁడును సన్నుతులఁ జేసె యుర్విని హనుమా 22

పరమేష్ఠి మొదలుగాఁగల
సురలెల్లను నిన్నుఁ జూచి సుగుణుఁడవనుచున్
వరముల నిచ్చిరి నాఁడే
కరుణాకర నీకుసాటి గలరే హనుమా 23

దనుజకరి భయదకేసరి
జనకజ దుఃఖాపహారి•శాంతాకారీ
నినునమ్మితి సామీరీ
ఘనుఁడవు నీసాటివారి•గానను హనుమా 24

అమరత్వమబ్బె సురలకు
నమృతము సేవించుకతన•నటుగాకుండన్
అమరత్వ మబ్బె నీకును
నమృతపు బ్రోవివెగాక•యౌరా హనుమా 25

రవికులునకు రవిజునకును
సవినయ స్నేహము నొనర్చి•జననాథునిచే
జవశాలి వాలినొక్కట
నవనిని గూల్పించినాఁడ•వౌరా హనుమా 26

కుంజరుఁడనియెడు వానర
కుంజరకృత సుకృతఫలమొకో యనునటులన్
సంజననమంది బుధజన
పంజరమన దనరితౌర పవనజ హనుమా 27

లంకకు జని సీతఁగని
లంకాధిపు గాంచి మించి లాలితనీతుల్
పొంకముగ దెల్పి పిదపను
లంకాపురి గాల్చితౌర లావుగ హనుమా 28

చెడుతంత్రంబుల పెనటుల
గడువడి చెండాడి బుధుల గాతువు కరుణన్
దడయక నిను వేడ్కొనినను
బొడవడగు పిశాచకోటి పుడమిని హనుమా 29

రోగంబు లెల్లబాపి ని
రోగినిగా జేసినన్ను యీధిగ ధరలో
వేగమె ప్రోవకయుండిన
నీగురుఁడగు రామునాన నిజముగ హనుమా 30

'చండిగ్రహా మొండిగ్రహా
దండిగ్రహ' సమితినిన్ను దలఁచిన మాత్రం
బెండువడి పాఱదిశలకు
నుండవు నిను నుడువభయము ఉర్విని హనుమా 31

చేసితి దుష్కర్మంబుల
జేసితి భాగవతహాని జేసితి నిందల్
చేసిన తప్పుల నెంచకు
భాసుర దీపాలదిన్నె పాతెపు హనుమా 32

హరు దుర్భర వీర్యంబున
హరివై జన్మించినాడ వటుగా కున్నన్
హరిజాతి కీర్తిమహిమలు
హరిహరి యెందైనగలవె హరిశ్రీ హనుమా 33

ధర పాపి పరుసవర్తన
నిరుకించుక లేకతిరుగు నీచుని నన్నున్
పరమాత్మ ప్రోచితేగద
నిరుపమ సత్కీర్తిగల్గు నీకును హనుమా 34

దుర్భర సంసారగుహా
గర్భంబునజిక్కి దారి గానని నన్నున్
అర్భకు జనకువిధంబున
నిర్భయునిగ జేసిప్రోవు నిరతము హనుమా 35

హరితనయు నిన్ను బోలిన
హరితనయులు గలుగరెందు నదియెట్లన్నన్
హరియైన రామచంద్రుని
కరుణకు నెలవైతిగాన ఘనుడవు హనుమా 36

శరనిధియు గట్టి లంకకు
గరువలియుత రాము జేర్చి కదనమునందున్
సురవైరి రావణాసురు
ధరణిని గూల్పించినావు తడయుక హనుమా 37

నుతిచెయరేనియు నిను ను
స్థిరముగ సేవించరేని దినకరతేజా!
సిరిసంపదలకు దొలఁగియు
నిరుపమ సౌఖ్యంబునొంద నేరదు హనుమా. 38

దురమున దనుజుల గూల్చిన
కరణిని నా దుఃఖములను ఖండించి వేసి
సిరులిచ్చియు బరమును సు
స్థిరముగ జేకూర్చుమయ్య దీనుఁడ హనుమా. 39

అరయంగ సువర్చలయను
తరుణీమణితోడఁగూడి తద్దయు వేడ్కన్
నిరుపమ సౌఖ్యము నొందెడు
కరుణాకర నాకు నీవె గతియగు హనుమా. 40

నాబోటుల రక్షింపను
నీబోటుల కొక్కపనియె నిర్మల హృదయా
కాబట్టి నన్ను బ్రోవుము
గాబారుల నణచి వేగ కరుణను హనుమా. 41

శరణన్న యనుజనముల
దురితంబులు పాపి ప్రోచు దొరవనుచును నే
శరణంటిని శరణంటిని
కరుణాకర నన్ను నీవు గావుము హనుమా. 42

"ఎందాక నుండు మీ కథ
లందాకను తనువు నిలుచు నటులను రామా
సుందరమగు మీపాదము
లందలి సద్భక్తి యొసఁగు" మనవే హనుమా. 43

క్రమ్మర రాజ్య సుఖమ్ముల
దమ్ముల బంధులను మిత్రతతి గనుటయు స
త్యమ్ముగ మారుతిసాహా
య్యమ్ముననని రాముఁడు కొనియాడఁడె హనుమా. 44

నీ యట్టి సుతుని గాంచిన
నాయమ సుకృతంబు దెలుప నజునకు వరమా
వేయేం రాముగాంచిన
నాయమయే సాటివచ్చు నయ్యా హనుమా. 45

పొడుపుమల నొక్కయడుగునను
బడమటి కొండందునొక్క పాదమునిడియున్
విడువక చదువులు దినమణి
కడజదివితివౌర యెంత ఘనుఁడవు హనుమా. 46

దివిజారి లంక కోపల
ప్రవిమల నీ దివ్యరూపు భాసురగతిగా
నవనిసుత కెఱుక సేయవె
భవహర దీపాలదిన్నె పాలెప్పు హనుమా. 47

అంజని వరపుత్రుని భవ
భంజను దీపాలదిన్నె పాలెపు వాసున్
రంజను గొల్చెద రయమున
మంజులతరగాత్రు నిన్ను మదినిడి హనుమా. 48

రారా కేసరి నందన
రారా సంపూర్ణ రాజ రాజిత వదనా
రారానుత సంక్రందన
రారా తడవేలప్రోవ రారా హనుమా. 49

దరి గానక తృష్ణాగ్నియు
దరికొని కాల్పంగ నీకు దాసుఁడ నంటిన్
దరి జేర్చవె హరివర నీ
కరుణామృత ధారనొసఁగి గ్రక్కున హనుమా. 50

ద్రోహిని పాపిని దుఃఖిని
కాపట్యుఁడ మందమతిని కలుషుఁడ నన్నున్
జేపట్టుము శరణంటిని
తాపసమందార నీకు దాసుఁడ హనుమా. 51

అపరాధము సైరింపుము
నెపమెన్నఁగ నెంతవాఁడ నిర్మలమతి స
త్కృపజూడుము నీవానిగ
గపివర శరణంటి విగత కలుషుఁడ హనుమా. 52

ధీరత గోష్పదలీల
న్వారిధి లంఘించితౌర వసుధాత్మజకై
చేరియు వినువీధి న్బృం
దారక సంస్తుతులు చెలగ వడయక హనుమా. 53

శ్రీరాముని దయచే నా
త్మారాముడ వై తిరిపు మహిగాపున ని
న్నోరి భజించిన వారికి
జేయవ చెదల సమము సిరము హనుమా. 51

ఓ మారుతి వరపుత్రా
యోమానిత సచ్చరిత్ర యోశుభగాత్రా
యోమర్కటరాణ్మిత్రా
యోమైథిలి దుఃఖహర్త యోహరి హనుమా. 55

ననుబోలెడు పాపాత్ముడు
జనియించడు నిక్కమెపుడు జగతీ స్థలిలో
నినుజేరితి యమదూతల
ఘనతర బాధలకు వెఱచి గాపుము హనుమా. 56

తొంటిజన్మంబున జేసిన
ఫలమొందక తీరదెట్టి• ప్రాజ్ఞులకైనన్
నలవ్రతవర్తి యుదప్పుం
కలిబాధను బాసి గోడు•గుడువఁడె హనుమా. 57

మనుటకి పలువురు చెప్పిన
వినవొల్లక తుదకుదుఃఖ•విపత్తుఁ జెందెన్
మును భీష్ముఁడు చెప్పిన
వినక చెడఁడె కౌరవపతుల•విభుఁడిల హనుమా. 58

క్రోధముగాదని యెవరికి
గాఢల చాలయముగాన•కడద్రోయవలెన్
మాధవుపై శిశుపాలుఁడు
క్రోధంబున గాదె కూలె•కుంభిని హనుమా. 59

కాయము నిక్కంబనుచును
మాయా సంసారమందు మగ్నుండై యు
న్యాయార్జనమున పెంచఁగను
పాయఁగ లేనైతి నట్టి భ్రాంతుల హనుమా. 60

పరధనముల పరిహారం
హరియింపగ గోరుచుంటి నతిరయమున నీ
చరణములను మరచి యుంటిఁ
గరుణ స్మృతి యను త్రాటఁ గట్టుము హనుమా. 61

ప్రాయము చపల ప్రాయము
కాయము జలబుద్బుదమని కనికని జనముల్
బాయఁగజాలదు మోహము
మాయా సంసరణఁజేసి మహిలో హనుమా. 62

దను వేటికి మినుగొలువఁగ
ఘనమేటికిఁ దినకరు రాను, దానయుకెంపుల్
దను పేటికి నమితభర
మను పేటికి నిత్యహీను, మానుఁడు హనుమా. 63

తులసీ దాసునిఁ బ్రోవఁగ
విలసత్ప్రత్యక్షుఁ జేసి రాము, విభుఁ జూపియు నీ
చలమేమొ కాని పిలిచినఁ
బలుకవు నేఁ జేయునట్టి, పాపము హనుమా. 64

పర రథమున జెండావై
యరి సేనను ద్రుంచువేళ, నాహవభూమిన్
నరునకు విజయం బొసఁగిన
కరణిని నిదె తలఁచియున్నఁ, గావగ హనుమా. 65

అల గంధమాదనాచల
నిలయా కరుణార్ద్రహృదయ, నిర్మలరూపా
పిలచినఁ బలుకవదేమయ
సలలిత సుజ్ఞానగేయ, జయజయ హనుమా. 66

కాయము ధారుణి పాలగుఁ
బ్రాయము పత్వోతలపాయె, పసిడియుఁ గలుగన్
దాయల పాలగు నెదలోఁ
బాయని నీ సేవతనము, పాలగు హనుమా. 67

అనయము మును సేవించెడు
ఘనులకు యముఁడన్న నడలు, గ్గునెదెమవలో
ఘనగజము నెక్కునాతఁడు
కనకంబులు గలుచు ననుచుఁ, జూచునె హనుమా. 68

దానవహరుండను ఖ్యాతిని
పానము ఘనముగను దినదినము•చేసిన నన్నున్
దీనుని నెటు రక్షింతువో
మానితసద్గుణునిఁ జేసి•మహిలో హనుమా. 69

శతవర్షము లాయువని
మతియుంచుచు నమ్మరాదు•మృత్యువు వెంటన్
సతతము దినదినముఁ జేరును
మితమెఱుఁగని నాయువైన•మేదిని హనుమా. 70

కామాది శత్రువర్గము
వేమాఱును వెంటనంటి•విహ్వలమతినై
సామీరీ శరణంటిని
క్షామామయంబ్రమించినన్నుఁ•గాపుము హనుమా. 71

మాహాత్మ్యంబుఁ గాయము యను
కోపంబునఁ ద్రోయు ఘటము, గొంటెతనాన్
గోపంబునఁ బాఱేసిన
పాపంబుల దెలిపి బాప, బటుతర హనుమా. 72

యిప్పటికిని తీర్పలదను
దప్పులు దుఃఖములు యమునిదండన నాయన్
జొప్పడు జనన గర్భం
బిప్పటి వెతలెన్ని నాకు, నలవియె హనుమా. 73

ఇలమీద బుట్టి మాయా
కలితుడనై బాల్యమునను, గడు దుఃఖమున
న్మలమూత్రంబులఁ జిక్కియు
మెలఁగుదురిటు కొన్నినాళ్ళు, మేదిని హనుమా. 74

పరుషంబున భ్రాంతుండై
ధరణీసుతరక్షకొఱకుఁ•దాఁ జింతిలుచున్
చరియించును గపటంబున
దురితాలయు డగుచు మేలు•దోచక హనుమా. 75

ముసలియై సతిసుతులును
మదిరోయుచు నీసడింప•మమతాన్వితుఁడై
మదిగానక వారలకై
మదిననిశము గుందుచుండు•మందుఁడు హనుమా .76

తుదియైనను దనగతులను
మదిఁ దల పక సుతులనెవరు•మన్నింతురు న
న్వదలి యొక నిముసమోర్వరు
గదయని దుఃఖించు దుర్వి•కారత హనుమా. 77

రాముని దయ రాదాయెను
గామితములు దూరమాయెఁ, గడు దుఃఖమునన్
భూమి చరించుట లాయెను
నామనవిని దెల్పురాము, నకు నిక హనుమా. 78

శరణంటిని నీవే నా
దొరవంటిని మనము నాదు, దురితము లంటిన్
పరమంటిని నీ సేవయె
కరుణాకర ప్రోవుమంటి, గదరా హనుమా. 79

హరివందునో కాకను నర
హరివందునో నిన్ను దుఃఖ, హరు డందునో నే
గరువలిసుత వివరింపుము
అరయేటికి నీవెదిక్కు, టంటిని హనుమా. 80

మారుతి సాత్వికగుణ సం
ధానముద్రై యమము ద్రోయు•ధాయణి గపి పం
చానముద్రై పుష్టిని పం
చానము తని పంతుమనిను•సాధుల హనుమా. 81

కలుషములు లేని హనుమా
సంపదలము ద్రుంచి ద్రోపు•శరణాగతిని నే
బంచానమును హోర్వా
యుంచిన మానవ గణ ద్రోపు•ననయ్యా హనుమా. 82

నీ సాత్వికగుణ ధామము
నీ సాహస పరాక్రమములు•నీ నిపుణతయున్
నీనంగరి వినయంబును
శేషాహి పైన నెన్న•జెల్లునె హనుమా. 83

పాలనొ నీళ్లనొ యుంచుచు
పాలును దను నేరు నీవు,పాలను బడితిన్
జాలము సేయుట గాదిక
మేలుసరై నమ్మినాండ మేదిని హనుమా. 84

వాతోద్భవ వాతేశ్వర
వాతాత్మక వాతభావ, వాతాతీతా
వాతఘ్న వాతహరణా
వాతాలయ నన్ను వేగ, బ్రోవుము హనుమా. 85

జోహారు భక్తరక్షణ
జోహారిపు దార్తిహరణ,సుందర చరణా
జోహారు మంజు భాషణ
జోహారిదె నన్ను గరుణ, జూడుము హనుమా. 86

నతి జేసెద నుతి జేసెద
సతతము నీ నామమంత్ర॰సంస్మరణము స
ద్గతియని చేసెద గావుము
యతులితబల శౌర్యసీమ॰యమ్ముల హనుమా. 87

రావణుపంపున పగ దై
రావణుఁ దయచెంచి మించి॰రఘుపతినల గొం
పోవఁగ వానిం దునిమియు
దేవే రవికులుల మగుడ॰ధీరత హనుమా. 88

జనసాథుల బలియిచ్చెద
ననియలరెడు వనుజు బట్టి॰యక్కాళికకున్
మనములరగ బలి యిచ్చిన
ఘనుఁడవు నీసాటి యెవరు॰గలరే హనుమా. 89

కానివి చేసెద మంచును
మానసమును నింద్రియములు, మసలుచు దిరుగన్
గానిమ్మని మిముఁ జేరితి
దీనావన నీవె నాకు, దిక్కగు హనుమా.

పంచమహాపాపిని నే
పంచను జేరితిని బ్రోవు, పాపసహరిరా
యించుకకృప జూచిన నా
పంచమహా పాపములను, బాయువె హనుమా.

నిద్దురచే స్త్రీపలపుల
గద్దరినై గడపినాఁడ, గలకాలంబున్
దద్దయు గృప నను బ్రోవవె
మద్దురితము లెల్ల బాపి, మహిలో హనుమా.

హనుమాయనెడి త్రివర్ణము
లను నొకమా టెన్న దైన, నతిశయభక్తిన్
గొనియాడిన ఘాతంబులు
జనవే నల్గడలకడకు, సరగున హనుమా. 93

సుజన శతపత్ర మిత్రున్
వృజినహరు స్వర్ణగాత్రు, విమల చరిత్రు
న్నజముఖ దేవస్తోత్రున్
భజియించెద నిన్ను నేను, భక్తిని హనుమా. 94

ఇలలోపల నను బోలిన
కలుషంబాకారుఁడు లేఁడు, గతియేమగునో
దలఁచెద మీ పాదంబులు
కలుషంబుల ద్రుంచినన్ను, గావగ హనుమా. 95

హనుమంత వాయుతనయా
వనచర పరకీర్తిమంత, వరగుణ నిలయా
దనుజాంతక దీనావన
యని నిను స్మరియించువాఁడ, నయ్యా హనుమా.

అరితమ్ముఁడు శరణనఁగా
బరమాప్తుఁడు ప్రోవుఁడనుచు, భానుకులునితో
నఱమరలేక వచించిన
కరుణాకర నీకు సాటి, గలరే హనుమా.

దురమున మైరావణునిన్
సరగున దునుమాడి యతని, జామాతకు సు
స్థిరముగ రాజ్యము నొసఁగిన
కరుణాకర మూర్తి వీవ, కావే హనుమా.

భూతలి నీ శతకంబును
భూతంబులు సోకి దుఃఖ మొందెడి జనముల్
ప్రాతిగ బూజించిన నా
భూతములే దుఃఖమొంది పోవును హనుమా. 99

చెప్పితి మీకృపచేతను
దప్పొప్పులు నెరుఁగనయ్య దైవలలామా
తప్పేమగు మీస్మరణకు
నప్పా నన్నేలు మయ్య యఘహర హనుమా. 100

దీపాల దిన్నెయందున
ప్రాపై సద్భక్తవరుల పాలించుటకై
తాపసనుతనిలచితివొఁ
జేపట్టుము నన్ను శరణు జేసెద హనుమా. 101

ధర బాపయ సుబ్బమలకు
వరపుత్రుఁడ పాటిబండ్లవంశోద్భవుడన్
గరుణించు వీరయాఖ్యుఁడ
గరువలిసుత వేడువేయుఁగాదిక హనుమా. 102

పులహారి పీర్దేశిక వరు
విలసత్కృప నొందినాఁడ వేడుక లలరన్
లలితంబుగ జెప్పితినిటు
వలదిఁక దప్పొప్పులెన్నఁ వాయుజ హనుమా. 103

కందంబులు గూర్చితిమీ
కందంబగు హారముగను నదిగొనియును మీ
కంధరమున ధరియించియు
గంధక యుండఁగ నన్నుం గావుము హనుమా. 104

మంగళము మారుతాత్మజ
సంగరజయ భానుతేజ, సద్గుణనిలయా
మంగళము భక్తవత్సల
మంగళమిదె కొనుము వేడ్క, మహిలో హనుమా.

మంగళము సుగుణగణజయ
మంగళ మనిలాత్మజన్మ, మంగళమభవా
మంగళమిదిగో కొని కపి
పుంగవ సత్కరుణ నన్ను, బ్రోవుము హనుమా. 106

మంగళము సంగరహితా
మంగళ మానందరూప, మానితచరితా
మంగళమిదె గైకొనుమో
మంగళకర వేడ్కనిత్తు, మానుగ హనుమా. 107

పుడమిని నీశతకంబును
గడుభక్తిని జదువ వినిన(ఁ)గొంతురు వారల్
కడుసంపదలను సిరులను
గడకును గైవల్యపదవి(ఁ)గలుగును హనుమా. 108



శ్రీ మదాంజనేయార్పణమస్తు.

సంపూర్ణము.

వాహిణాల్ ప్రింటర్సు. రేపల్లె.